
ఇల్లెందులో..


భద్రాచలంలో పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రంలో ఎన్నికల సిబ్బంది



# నేడే పోలింగ్

- జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది
- విధుల్లో 5,252 ఉద్యోగులు, 2,800 మంది పోలీసులు
- భారీ భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల తరలింపు
- ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటలకు వరకూ పోలింగ్
- వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ చేయనున్న అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): శాసనసభ ఎన్నికల పోలింగ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం జరుగనుంది. ఉదయం 7 గంటలకు మొదలయ్యే పోలింగ్ సాయంత్రం 4 గంటలకు వరకూ కొనసాగనుంది. ఈ మేరకు ఎన్నికల ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్ని ఏర్పాట్లు చేశారు. పోలింగ్ మెటీరియల్‌ను భారీ భద్రత నడుమ పోలింగ్ కేంద్రాలకు చేర్చారు. అంతకుముందు నియోజకవర్గ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రి పంపిణీ పూర్తయింది. పీవోలు 1,313, ఏపీవోలు 1,313, ఓపీవోలు 2,626 మంది విధుల్లో ఉన్నారు. మొత్తం 1,098 పోలింగ్ కేంద్రాలకు సరిపడా మెటీరియల్‌ను పంపిణీ చేయగా ఆయా అధికారులు వారికి కేటాయించిన రూట్లలో బస్సుల్లో బయలుదేరి ఆయా గ్రామాలకు చేరుకున్నారు.

**విధుల్లో 5,252 ఉద్యోగులు, 2,800 మంది పోలీసులు..**

మొత్తం 5,252 మంది ఉద్యోగులకు ఎన్నికల విధులు కేటాయించగా అందరూ బుధవారమే విధుల్లో చేరారు. 2,800 మంది పోలీసులు కూడా ఎలక్షన్ డ్యూటీలో జాయిన్ అయ్యారు. ఆ శాఖ సిబ్బందికి ఎస్పీ వినీత్ అవగాహన కల్పించారు. కొత్తగూడెం, ఇల్లెందు, పినపాక, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాల కేంద్రాల్లో అక్కడి రిటర్నింగ్ అధికారులు శిరీష, కార్తీక్, ప్రతీక్ జైన్, రాంబాబు, మంగీలాల్ సామగ్రిని పంపిణీని పర్యవేక్షించారు. కాగా, పోలింగ్ విధుల్లో ఉన్న 6,611 మంది ఉద్యోగులు ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి ఓటును వినియోగించుకున్నారు. 80 ఏళ్లకు పైబడిన వృద్ధులు, అర్హులైన దివ్యాంగుల్లో 709 మంది ఓట్ ఫ్రం హోం ద్వారా ఇంటి వద్దనే ఓటు వేశారు.


ఇల్లెందులో సామగ్రి పంపిణీని పరిశీలిస్తున్న భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక

**సాయంత్రం 4 వరకే పోలింగ్..**

భద్రాద్రి జిల్లా మావోయిస్టు ప్రభావిత ప్రాంతం అయినందున ఇక్కడి పోలింగ్ ప్రక్రియ సాయంత్రం నాలుగు గంటలకే ముగియనుంది. వెబ్‌కాస్టింగ్ ద్వారా 512 కేంద్రాలను అధికారులు పర్యవేక్షించనున్నారు. 720 కేంద్రాల్లో సీసీ టీవీలను ఏర్పాటు చేశారు. క్రిటికల్ కేంద్రాలుగా గుర్తించిన 320 పోలింగ్ కేంద్రాల వద్ద భారీ భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే, పోలింగ్ సరళిని పరిశీలించేందుకు కలెక్టరేట్‌లో మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రెండు గంటలకు ఒకసారి పోలింగ్ సమాచారాన్ని డీపీఆర్వో మీడియాకు తెలియజేస్తారు.


భద్రాచలంలో సిబ్బందికి సూచనలు చేస్తున్న కలెక్టర్


అశ్వారావుపేటలో పోలీసులకు సూచనలిస్తున్న ఏసీపీ


భద్రత నడుమ బయలుదేరుతున్న వాహనాలు


పాపతోడుగా పోలింగ్ డ్యూటీకి నేను సైతం..


పినపాక మండలంలోని పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బంది


బస్సులో వెళ్తున్న సిబ్బంది


బస్సు ఎక్కుతున్న ఎన్నికల సిబ్బంది


లక్ష్మీదేవిపల్లిలో పంపిణీ కేంద్రం నుంచి సామగ్రితో బయలుదేరిన అధికారులు

సహాయకుడిగా ఉంటా..
సామగ్రిని పట్టుకొస్తా..




సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న సిబ్బంది


సెక్టార్, రూట్లను నమోదు చేస్తున్న పోలీసులు


కొత్తగూడెంలో పోలింగ్ సామగ్రిని సర్దుకుంటున్న సిబ్బంది


అశ్వారావుపేటలో సిబ్బంది ఉన్న బస్సులు